ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
కార్పొరేట్ కార్యాలయం :: విజయవాడ

నుండి
చీఫ్ జనరల్ మేనేజర్/ ఆర్ఏసి ,
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్
విజయవాడ – 520 008

వరకు
శ్రీ Er. ఏ. పున్నారావు,
ఛార్టర్డ్ ఇంజనీర్,
ఫ్లాట్ నెం.322,
శ్రీనివాసం సీనియర్ సిటిజన్స్ హోం,
చిన అవుటుపల్లి -521101,
కృష్ణా జిల్లా.

**లేఖ సంఖ్య: సి.జి.యమ్./ఆర్ఏసి/ సి.పి.డి.సి.ఎల్ / విజయవాడ/F. 76/డి. నెం. 361/24, ది.18-01-24**

**అయ్యా**!

**విషయం:-** ఎ.పి.సి.పి.డి.సి.ఎల్- ఆర్.ఏ.సి.- ఆర్థిక సం. **2024-25**నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు మీ అభ్యంతరాలు/ సలహాలకు ఎ.పి.సి.పి.డి.సి. ఎల్ సమాధానములు – పొందుపరచుట

**సూచిక:-** ఆర్థిక సం.2024-25 నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు తమ అభ్యంతరాలు / సలహాలు

***

ఆర్థిక సం. 2024-25 నకు ప్రతిపాదించబడిన టారిఫ్ ప్రతిపాదనలకు తమ అభ్యంతరాలు మరియు సలహాలు అందినవి ధన్యవాదములు. సమాధానము ఈ క్రింద వివరించడమైనది.

**1)** 2022-23 లో కరెంటు దొంగతనాల వసూళ్ళు, డిస్కంలో ఎంతో తెలియజేయగలరు?

**సమాధానము**:

| ఆర్థిక సంవత్సరం | నమోదైన కేసులు | వసూళ్ళు |
|---|---|---|
| 2022-23 | 6570 | రూ.796.16 లక్షలు |

**2)** 2023 April నుండి 2023 December వరకు కరెంటు దొంగతనాల వసూళ్ళు ఎంతో తెలియజేయగలరు?

**సమాధానము**:

| ఆర్థిక సంవత్సరం | నమోదైన కేసులు | వసూళ్ళు |
|---|---|---|
| 2023-24 (నవంబర్-2023 వరకు | 4132 | రూ.402.28 లక్షలు |

**3)** ప్రస్తుతం డిస్కంలో ఎన్ని ఆక్వా చెరువులకు సర్వీసులు వున్నాయి? వాటి వినియోగము 2022-23 లో ఎన్ని మిలియన్ యూనిట్లు? ఆక్వా చెరువుల వారు యూనిట్ కు చెల్లించవలసినది రూ. 1.50, అవునా? కాదా? ప్రభుత్వం నుండి 2022-23 గాను ఎంత సబ్సిడీ రావలసి వుంది? డిస్కం ఎంత సబ్సిడీ పొందినది? సబ్సిడీ డిస్కంకు రాకపోతే గౌ. APERC వారికి తెలియజేసారా? APERC Reaction ఏమిటి?

**సమాధానము**: ప్రస్తుతం డిస్కంలో 3,814 ఆక్వా సర్వీసులు వున్నాయి. వాటి వినియోగము 2022-23 లో 248.41 మి.యూ. ఆక్వా చెరువుల వారు యూనిట్ కు రూ. 1.50 చెల్లించుచున్నారు. ప్రభుత్వం నుండి 2022-23 గాను రావలసిన సబ్సిడీ రూ.58.64 కోట్లు. ప్రభుత్వం నుండి డిస్కం పొందిన సబ్సిడీ రూ. 58.64 కోట్లు

**4)** SC/STలకు సరఫరా జరిగిన విద్యుత్తుకు 2022-23 గాను ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ మొత్తము ఎంత? ఎంత మొత్తం పొందుట జరిగింది? సబ్సిడీ పొందని విషయం గౌ. APERC వారికి తెలుపుట జరిగిందా? APERC వారు ప్రభుత్వంకు ఏమైనా జాబు వ్రాసారా? వ్రాసిన జాబు కాపీని మాకు పంపగలరు.

**సమాధానము**: SC/ST లకు సరఫరా జరిగిన విద్యుత్తుకు 2022-23 గాను ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ మొత్తము.213.22 కోట్లు. ప్రభుత్వం నుండి డిస్కం పొందిన సబ్సిడీ రూ. 213.22 కోట్లు.

**5)** డిస్కంలో ఎన్ని వ్యవసాయ పంపులున్నాయి? వాటికి 2022-23 లో జరిగిన విద్యుత్ సరఫరా ఎంత? విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీ ఎంత? ఎంత సబ్సిడీ డిస్కం పొందింది? సబ్సిడీ రాని యెడల గౌ. APERC వారికి ఆ సమాచారం తెలియజేసారా? APERC వారిలో ఏదైనా కదలిక కలిగి ప్రభుత్వము వారికి జాబులేవైనా వ్రాసినారా? వ్రాసిన యెడల ఆ జాబు కాపీని మాకు అందజేయగలరు.

**సమాధానము**: డిస్కంలో 31-03-2023 నాటికి 4,22,102 వ్యవసాయ పంపులున్నాయి. వాటికి 2022-23 లో జరిగిన విద్యుత్ సరఫరా 1914.48 మి. యూ. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీ మొత్తము రూ. 1334.84 కోట్లకు గాను ప్రభుత్వము నుండి రూ.1334.84 కోట్లు వసూలు అయినది. గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారు ప్రభుత్వము నుండి రావలసిన సబ్సిడీ బకాయిలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు మరియు విద్యుత్ సంస్థల అధికారులతో సమావేశములను నిర్వహించి బకాయిల చెల్లింపునకు తగు సూచనలు సలహాలు ఇచ్చుట జరుగుచున్నది.

**6)** ప్రభుత్వం నుండి రాని సబ్సిడీల మొత్తమెంత? రాని సబ్సిడీకి గాను, Discom చెల్లిస్తున్న వడ్డీల మొత్తం ఎంత? గౌ. APERC వారు ప్రభుత్వంపై prevail అయి డిస్కంకు సబ్సిడీలు ఇచ్చుటలో ఎంత వరకు సహాయము అందించినారు? లేదా ప్రభుత్వానికి వత్తాసు పలికినారా ?

**సమాధానము:** ఆర్థిక సం॥ 31.03.23 నాటికి Rs.2440.49 కోట్లు ప్రభుత్వ సబ్సిడి రావలసి ఉంది. మరియు గౌ ॥ APERC వారు నిర్దేశించిన మార్గదర్శికాలు అనుసరించి, ఆర్థిక సం 2021-22, 2022-23 సం ని కి గాను ప్రభుత్వము నుండి రావలసిన మొత్తము సబ్సిడి వచ్చినది.

**7)** డిస్కం krishnapatnam power plant కు ఎపి జెన్కో కు చెల్లించవలసిన బాకీ ఎంత?

**సమాధానము:**30.09.2023 నాటికి, డిస్కం ఏపీ జెన్కోకు చెల్లించవలసిన బాకీ రూ.333.19 కోట్లు మరియు కృష్ణపట్నం పవర్ ప్లాంట్ కు చెల్లించవలసిన బాకీ ఏమీ లేవు

**8)** డిస్కం ప్రయివేటు థర్మల్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

**సమాధానము**: 30.09.2023 నాటికి, డిస్కం ప్రైవేట్ థర్మల్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ. 262.89 కోట్లు

**9)** డిస్కం ప్రయివేటు విండ్ మరియు సోలార్ పవర్ వారికి చెల్లించవలసిన బాకీ ఎంత?

**సమాధానము**: 30.09.2023 నాటికి, డిస్కం విండ్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ. 410.54 కోట్లు మరియు సోలార్ పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ. 87.21 కోట్లు.

**10)** డిస్కం బయోమాస్ పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

**సమాధానము**: బయోమాస్ , ఇండస్ట్రియల్ వేస్ట్ విద్యుత్, bagasse పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ రూ. 10.25 కోట్లు

**11)** డిస్కం సెంట్రల్ పవర్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

**సమాధానము**: 30.09.2023 నాటికి, డిస్కం సెంట్రల్ పవర్ ప్లాంట్ కు చెల్లించవలసిన బాకీ రూ. 297.89 కోట్లు

**12)** డిస్కం పవర్ జనరేషన్ ప్లాంట్లకు చెల్లించవలసిన బాకీ ఎంత?

**సమాధానము**: 30.09.2023 నాటికి, డిస్కం జనరేషన్ ప్లాంట్లకు చెల్లించవలసిన మొత్తం బాకీ రూ. 1892.61 కోట్లు

**13)** డిస్కంపై వున్న అప్పుల భారమెంత?

**సమాధానము**: డిస్కంపై వున్న అప్పుల భారం రూ. 11391.20 కోట్లు (31-03-2023 నాటికి)

**14)** డిస్కం ఎంత నష్టాలలో వున్నది?

**సమాధానము**: డిస్కం ఆ. సం.2022-23 నకు రూ. 5594.19 కోట్ల నష్టాలలో వున్నది.

**15)** డిస్కం సంవత్సరానికి చెల్లిస్తున్న వడ్డీల భారమెంత?

**సమాధానము**: డిస్కం ఆ. సం.2022-23 నకు చెల్లించిన వడ్డీల భారం రూ. 929.61 కోట్లు

**16)** ప్రభుత్వ కార్యాలయాల నుండి 2022-23 వరకు డిస్కంకు రావలసిన బాకీ ఎంత? 4/2023 నుండి 11/2023కు రావలసిన బాకీ ఎంత?

**సమాధానము**:

| | |
|---|---|
| ఆ. సం. 2022-23 | రూ.646.61 కోట్లు |
| ఆ. సం. 2023-24 (నవంబర్-2023 వరకు) | రూ.776.89 కోట్లు |

**17)** లోకల్ బాడీల నుండి (పంచాయితీలు, నగరాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) 2022-23 వరకు రావలసిన బాకీ ఎంత? 4/2023 నుండి 11/2023కు ఎంత?

**సమాధానము**:

| | పంచాయితీలు | మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు |
|---|---|---|
| ఆ. సం. **2022-23** | రూ.827.06 కోట్లు | రూ.133.60 కోట్లు |
| ఆ. సం. 2023-24 (నవంబర్-**2023** వరకు) | రూ.998.81 కోట్లు | రూ.226.52 కోట్లు |

**18)** భాధ్యతాయుతమైన గౌ. APERC, ప్రభుత్వ కార్యాలయాల నుండి, లోకల్ బాడీల నుండి రావలసిన బాకీల గురించి ప్రభుత్వంలో చలనం కలిగించుటకు ఏదైనా ప్రయత్నం చేసినదా? ఆ జాబును మాకు పంపగలరు.

**సమాధానము**: బకాయిలకు సంబంధించి ప్రతినెల సంబంధిత ప్రభుత్వ కార్యదర్శులకు ఉత్తరాల ద్వారా తెలియజేయుట జరుగుచున్నది. గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో మరియు విద్యుత్ సంస్థల అధికారులతో సమావేశములను నిర్వహించి బకాయిలు చెల్లించుటకు తగిన సూచనలను ఇచ్చుట జరుగుచున్నది.

**19)** ఇతరుల నుండి (పబ్లిక్) డిస్కంనకు 2022-23 మరియు 4/2023 నుండి 12/2023 వరకు రావలసిన బాకీలు ఎంత?

**సమాధానము:**

| | |
|---|---|
| ఆ. సం. 2022-23 | రూ.823.67 కోట్లు |
| ఆ. సం. 2023-24 (నవంబర్-2023 వరకు) | రూ.1071.57 కోట్లు |

**20)** ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పగలు వుండే పీక్ లోడ్ ఎంత?

**సమాధానము:** పగలు నమోదైన పీక్ లోడ్ 3012 మెగా వాట్లు (17-06-2023 న మధ్యాహ్నం గం. 02:44 ని.)

**21)** సాయంత్రం 6 గంటల తర్వాత రాత్రి 10 గంటల వరకు వుండే పీక్ లోడ్ ఎంత?

**సమాధానము:** సాయంత్రం నమోదైన పీక్ లోడ్ 2716 మెగా వాట్లు (14-06-2023న రాత్రి గం.09:49 ని.)

**22)** డిస్కంలో వున్న విండ్ పవర్ ఎన్ని మెగావాట్లు? 2022-23 లో విండ్ పవర్ ప్లాంట్ల నుండి ఎన్ని మిలియన్ యూనిట్ల డిస్కం పొందినది? సంవత్సరంలో ఎన్ని నెలలు/రోజులు విండ్ పవర్ లభించినది?

**సమాధానము:** పవన విద్యుత్ స్థాపిత శక్తీ (ఆ. సం. 2022-23): 3693.55 MW

పవన విద్యుత్ ఉత్పత్తి (ఆ. సం. 2022-23): 6679.668 MU

పవన విద్యుత్ సంవత్సరం మొత్తం లభ్యత అవుతుంది. కానీ విద్యుత్ ఉత్పత్తి మాత్రం కాలంకి అనుగుణంగా మారుతూవుంటుంది. ఒకే రోజులో కొన్ని టైమ్ బ్లాక్ లలో అధిక విద్యుత్తు, మరి కొన్ని టైమ్ బ్లాక్ లలో సున్నా లేక అతి తక్కువ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. మే నుంచి సెప్టెంబర్ వరకు గరిష్ఠ విండ్ ఎనర్జీ రికార్డు అవుతుంది.

**23)** డిస్కంలో వున్న సోలార్ పవర్ ఎన్ని మెగావాట్లు? 2022-23 లో సోలార్ పవర్ ప్లాంట్ల నుండి ఎన్ని మిలియన్ యూనిట్ల డిస్కం పొందినది? సంవత్సరంలో ఎన్ని రోజులు సోలార్ పవర్ లభించినది?

**సమాధానము:** సౌర విద్యుత్ స్థాపిత శక్తీ (ఆ. సం. 2022-23): 3755.626 MW

సౌర విద్యుత్ ఉత్పత్తి (ఆ. సం. 2022-23): 7351.137 MU

సౌర శక్తీ సంవత్సరం మొత్తం లభ్యత అవుతుంది. కానీ విద్యుత్ ఉత్పత్తి మాత్రం కాలంకి అనుగుణంగా మారుతూవుంటుంది. ఒకే రోజులో కొన్ని టైమ్ బ్లాక్ లలో అధిక విద్యుత్తు మరి కొన్ని టైమ్ బ్లాక్ లలో అతి తక్కువ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

**24)** వ్యవసాయ ఫీడర్లను వేరు చేయు ప్రయత్నాలు ఎంత వరకు ఫలించాయి? ఫీడర్లు పూర్తిగా వేరు చేయుటకు పట్టేడి కాలమెంత?

**సమాధానము:** APCPDCL పరిధిలో 107 వ్యవసాయ ఫీడర్లను పూర్తిగా వేరు చేయుట జరిగింది. మిగిలిన ఫీడర్లను వేరు చేయుటకు పనులు జరుగుతున్నాయి.

**25)** ప్రభుత్వ వుద్యోగులకు, పించనుదార్లకు పేమెంట్ నెలలో 15 రోజుల దాకా పట్టుచున్నది. మరి డిస్కం వారు జీతాలు టంచనుగా నెలలో మొదటి తారీఖున ఉద్యోగులు కు ఇస్తున్నారా?

**సమాధానము:** ప్రతి నెల నిర్దేశించబడిన కాలము లోపు చెల్లిస్తున్నాము.

**26)** గృహాలలో వున్న లోడ్ (కెవిఎ) అన్ని అప్లయెన్సులను కలిపివేస్తున్నారు? అన్ని అప్లయన్స్ 24 గంటలు వుపయోగించబడవు. లోడ్ 60/70 శాతం తగ్గించుట న్యాయము, ధర్మము. అట్టి మంచి పనికి డిస్కం పునుకుంటుందా?

**సమాధానము**: విద్యుత్ వినియోగం రికార్డు చేసే మీటరు కెపాసిటీ కనెక్టెడ్ లోడ్ ను అనుసరించి నిర్ణయించవలసి ఉంటుంది మరియు కావలసిన నెట్ వర్క్ సామర్థ్యం కూడా కనెక్టెడ్ లోడ్ ను అనుసరించి అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. కాబట్టి కనెక్టెడ్ లోడ్ లో 60% - 70% మాత్రమే కాంట్రాక్టెడ్ లోడ్ గా తీసుకోవడం సాధ్యం కాదు.

**27)** ARRలలో రాష్ట్రంలో 10 వేల మిలియన్ యూనిట్ల surplus వున్నదని చూపించుతూ 10 వేల మిలియన్ యూనిట్లు మార్కెట్టులో డిస్కంలు కొంటున్నవి వినియోగదారులపై భారం వేయుచున్నది. ఇది అన్యాయం కాదా?

**సమాధానము**: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఎక్కువ పునరుత్పాదక మూలములు ఉండటం వలన ఆ విద్యుదుత్పత్తి రోజువారీగా, సీజన్లవారీగా మరియు ఒకే రోజులో టైమ్ బ్లాకుల వారీగా ఎక్కువ వ్యత్యాసము ఉండును. అందువలన ఎ.ఆర్.ఆర్.లో అంచనా వేసిన మిగులు విద్యుత్ సంభావ్యత మాత్రమే కాని వాస్తవ మిగులు అనునది రియల్ టైమ్ లో గ్రిడ్ డిమాండ్ మరియు సరఫరా పరిస్థితులపై ఆధారపడుతుంది.

రియల్ టైమ్ లో అంచనా వేసిన గ్రిడ్ డిమాండ్ వాతావరణ పరిస్థితుల వలన మారుతుంది మరియు అంచనా వేసిన విద్యుదుత్పత్తి యూనిట్ ల లభ్యత మరియు పునరుత్పాదక విద్యుత్ లోని వ్యత్యాసము వలన మారుతుంది. రియల్ టైమ్ లో లోడు ఉత్పత్తి సమతుల్యత కోసం గ్రిడ్ నుండి ఎక్కువ / తక్కువ విద్యుత్ ను తీసుకోవడం జరుగుతుంది. గ్రిడ్ డిమాండు కన్నా ప్రకటిత లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఒప్పంద మూలములన్నింటి నుంచి ప్రకటిత లభ్యత అయిపోయిన తరువాత వినియోగదారులకు 24X7 నిరంతర విద్యుత్ ను అందించుట కొరకు గౌరవ కమీషన్ వారు జారీచేసిన రెగ్యులేషన్ సంఖ్య 1/2022 ప్రకారము ఎపి డిస్కంలు స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు చేయుచున్నవి. స్వల్పకాలిక కొనుగోళ్ళ ఆ సమయంలో ఉన్న పోటీ రేట్లను అనుసరించి చేయడం జరుగుచున్నది.

**28)** హైదరాబాద్ లో APERC Public Hearingలు జరుగుచున్నాయి. డిస్కంలు objectorsకు జవాబులు Hearing జరిగే రోజున ఇస్తున్నందువలన APERC అదే రోజునే Hearing జరగాలని ఆదేశించుచున్నది. Objectorsకి డిస్కంల జవాబులు చదివే అవకాశము కలుగుట లేదు. APERC అనుసరించు పద్ధతి సమంజసము కాదు. ఇక మీదట డిస్కం Hearingకు వారం రోజుల ముందే objectors కి సమాచారం అందజేస్తుందా?

**సమాధానము**: నిర్దేశించబడిన కాలము లోపు సమాధానములు తెలియపరుస్తాము

**29)** ప్రభుత్వం APERC ఆఫీసు ఆంధ్రప్రదేశ్ కు రావాలని G.O. ఇచ్చినారట అక్టోబర్ 2023 తర్వాత ఆఫీసు తరలింపు వుండవచ్చని సమాచారం. ఈ విషయంలో డిస్కం వద్ద వున్న సమాచారమేమిటి?

**సమాధానము**: ఈ విషయము గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

**30)** ARR పబ్లిక్ హియరింగ్, APTransco వున్న విజయవాడ నుండి జరుగవలసివుంది APERC విశాఖపట్నానికి ఎంచుకుంటున్నది. కారణం సముద్రపు గాలని సమాచారము. మీ అభిప్రాయానికి తెలుపగలరు?

**సమాధానము**: ఈ విషయము గౌరవ కమీషన్ పరిధిలోని అంశము.

**31)** ఆంధ్రప్రదేశ్ లో గ్రేటర్ రాయలసీమలో 20,000 మెగావాట్ల పైగా సోలార్ పవర్ లభించే అవకాశాలున్న రాజస్తాన్ నుండి 1700 కి. మీ., 1700 మి. యూ., 7000 మెగావాట్ల విద్యుత్ ను కొనుటకు ప్రభుత్వము ఎంచుకొనుటకు అందుకు APERC తలవూపుటలో వున్న మర్మమేమిటో తెలుపగలరా? మన రాష్ట్రంలో యూనిట్ 2 రూపాయలకే సోలార్ పవర్ లభించే అవకాశమున్నా యూనిట్ కి రూ2.50 (దాదాపు) చొప్పున అదానీల వద్ధ నుండి కొనుటలో విశేషమేమిటో వీశదీకరించగలరు ?

**సమాధానము**:

1) రైతులకు ఉచిత విద్యుత్ ను అందించుటకు మరియు విద్యుత్ కొనుగోలు ఖర్చు తగ్గింపు తద్వారా ప్రభుత్వంపై సబ్సిడీ భారము తగ్గించుటకై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, ఎపి డిస్కంలు సెకీతో 7000 మె. వా. మూడు దశలలో (అక్టోబర్ 2024 – 3000 మె. వా., . అక్టోబర్ 2025 – 3000 మె. వా., అక్టోబర్ 2026 – 1000 మె. వా.) కొనుగోలు చేయుటకు ఒప్పందము కుదుర్చుకొన్నవి. ఈ విద్యుత్ కొనుగోలు ఖర్చును ప్రభుత్వ గ్యారెంటీ సెక్యూరిటీ యంత్రాగము ద్వారా భరించును. దీని వలన డిస్కంపై కాని, వినియోగదారులపై కాని భారముండదు.

2) తదనుగుణంగా అక్టోబర్ 2024 నుంచి 3000 మె. వా. ల లభ్యతను ఎ. ఆర్. ఆర్.లో పరిగణనలోనికి తీసుకోవడం జరిగినది.

3) మినిస్ట్రీ ఆఫ్ పవర్ వారి ఉత్తర్వు సంఖ్య 23/12/20216-ఆర్ & ఆర్ తేది 23.11.2021 తో కలిపి సవరణ తేదీ 30-11-2021 ప్రకారం ఇంజక్షన్ మరియు కొనుగోలు చేసే సంస్థ యొక్క తీసుకొనే సబ్ స్టేషన్ల డెలివరి పాయింట్ల మధ్య ఐ ఎస్ టి ఎస్ ఛార్జీలు లేవు.

4) రైతులకు 9 గంటల పగటి విద్యుత్ ను అందించుటకై 7000మె. వా. విద్యుత్ ను రూ॥ 2.49/యూనిట్ తో ఎపి రూరల్ అగ్రికల్చర్ పవర్ లిమిటెడ్ అను నోడల్ ఎజెన్సీ ద్వారా కొనుగోలు చేయడం జరుగుచున్నది.

5) గుజరాత్ మరియు రాజస్తాన్ లలో వికిరణము ఎక్కువ కాబట్టి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో కన్నా ఎక్కువ ఉత్పాదకతతో సౌర విద్యుదుత్పత్తిదారులు ఉత్పత్తి చేయవచ్చును. రాజస్తాన్ లోని సౌర విద్యుదుత్పత్తి పీక్ లోడ్ ను కొంత మేర తీర్చవచ్చు.

6) ఎపి గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ వేలంలో ఉటంకించిన (తదుపరి హైకోర్టు వారి ఆదేశానుసారం ఆ.సం. 2020-21 లో రద్దుపరచబడిన) రూ॥2.49/యూనిట్ ధరతో సమానము. ఈ ధర ఆంధ్ర ప్రదేశ్ లోని ఇతర సౌర ప్రాజెక్ట్ లలో ఉటంకించిన ధరలన్నిటికన్నా ఇది తక్కువ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏ సౌర ప్రాజెక్టులోను రూ॥2.0/ యూనిట్ ధరను ఉటంకించలేదు.

**32)** 2013-14లో per capita power తెలంగాణలో 1100 యూనిట్లు, ప్రస్తుతం 2390 యూనిట్లు. ఆంధ్రప్రదేశ్ లో 2014-15 లో per capita power ఎంత? 2018-19లో ఎంత? 2022-23 లో ఎంత?

**సమాధానము**: FY 2022-23 గాను, APCPDCL యొక్క per capita power 1083.09 యూనిట్లు

గౌరవ కమిషన్ వారు ఆ. సం, 2024-25 యొక్క ఎ. ఆర్. ఆర్ ప్రతిపాదనలపై బహిరంగ విచారణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్., విశాఖపట్టణం నుండి తేది. **29.01.2024** , **30.01.2024** మరియు **31.01.2024** వరకు **10.30AM** నుండి **1.00PM** వరకు మరియు **2.00PM** నుండి **4.30PM** వరకు జరుగుతాయి. జిల్లా కేంద్రాలలో లోని సూపరింటెండింగ్ ఇంజనీర్ /ఆపరేషన్ మరియు ఇతర ఎగ్జిక్యూటివ్/డివిజనల్ ఇంజనీర్ /ఆపరేషన్ కార్యాలయములో ఈ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కలుగజేయబడినది. కావున మీరు పైన తెలిపిన తేదీలలో ఏదేని పైన తెలిపిన కార్యాలయములనందు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మీయొక్క సలహాలు/ అభ్యంతరములను తెలుపగలరు.

తమ విధేయులు

కె. యస్. పార్థసారథి

చీఫ్ జనరల్ మేనేజర్/ ఆర్ఏసి
ఎ.పి.సి.పి.డి.సి.ఎల్, విజయవాడ

గౌరవ సెక్రటరీ / ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ / హైదరాబాదు వారికి నకలు సమర్పించడమైనది.